క్లుప్తంగా

ఆలయ ప్రతిష్ఠాపనలో మాజీ ఎమ్మెల్యే పూజలు



పూజల్లో పాల్గొన్న కంచర్ల భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లగొండ బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొని జలాధివాసం, ధన్యాదివాసం, హవనం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మెరుగు గోపి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కందుల రేణుకలక్ష్మయ్య, ఎంపీటీసీ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

మునుగోడు : మండలంలోని సొలిపురం, దుబ్బకాల్వ గ్రామాల్లో శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య అధ్యక్షతన బీజేపీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం జానయ్య మాట్లాడారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బూత్ కమిటీలకు ఆయన సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు మాదగోని నరేందర్‌గౌడ్, బండారి యాదయ్య, కర్నాటి శేఖర్, మొగుదాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ఇఫ్తార్ విందులో పాల్గొన్న పున్న కైలాస్

గట్టుప్పల్(చండూరు) : ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కై లాస్ నేత అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె (కాశివారిగూడెం) గ్రామంలో రంజాన్ సందర్భంగా రావుల పర్వతాలు, మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ నూర్‌మహమ్మద్, సైదులు, అబ్దుల్, హైదర్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా రవి



నియామక పత్రం అందుకుంటున్న రవి

నల్లగొండ రూరల్ : మండలంలోని ఖాజీరామారం గ్రామానికి చెందిన పాలకూరి రవిగౌడ్ బీసీ కులసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహయాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో నియామకపత్రం అందజేశారు. జిల్లాలో బీసీల సమస్యల పట్ల వారి ఆర్థిక అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని రవి తెలిపారు. బీసీల ఆర్థిక బలోపేతానికి ఓటును అమ్ముకోవద్దని, ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారంలో రాణిస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి రవి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నర్సింహగౌడ్



సీఎం రేవంత్‌రెడ్డితో నర్సింహ

మునుగోడు : కాంగ్రెస్ మునుగోడు మండల మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంను సన్మానించారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

మిర్యాలగూడ టౌన్ : మిర్యాల డిపో పరిధిలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 3న ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డీఎం బొల్లెద్దు పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ డిపో పరిధిలోని ప్రయాణికులు ఏమైన సలహాలు, సూచనలు, సమస్యలు ఉంటే 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం ద్వారా 9959226308కు ఫోన్ చేయాలని తెలిపారు.

అసంపూర్తి డ్రెయినేజీలతో అవస్థలు

- రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు.. వెదజల్లుతున్న దుర్గంధం
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

కట్టంగూర్ : విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండల కేంద్రంలో రహదారికి ఇరువైపులా జీఎమ్మార్ అధికారులు సర్వీస్‌రోడ్లు నిర్మించారు. ఆ రోడ్ల వెంట నిబంధన ప్రకారం డ్రెయినేజీలు నిర్మించాల్సి ఉంది, కాని సంస్థ వారు డ్రెయినేజీలు పూర్తి స్థాయిలో నిర్మించకుండా పలు చోట్ల అసంపూర్తిగా వదిలేయడంతో 15సంవత్సరాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకునేవారు కరువయ్యారు. మండల కేంద్రంలో అండర్‌పాసింగ్ బ్రిడ్జికి సమీపంలో ఉన్న నర్సింగ్‌బజార్ ప్రాంతంలో జీఎంఆర్ అధికారులు డ్రెయినేజీ అసంపూర్తిగా నిర్మించడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీల వద్ద గ్రామపంచాయతీ అధికారులు చిన్నపాటి సిమెంట్‌గూనలు ఏర్పాటు చేయడంతో ఆ గూనల్లో చెత్తచెదారం చేరి మురుగునీరు సాఫీగా వెళ్లకుండా అడ్డుపడుతుండడంతో మురుగునీరు రోడ్డుపై నుంచి ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో మరీ ప్రజలు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు సర్వీసు రోడ్డు పక్కనే నిలువ ఉండి రాకపోలకు ఇబ్బంది ఏర్పడుతుంది. టోల్‌గేట్లపై ఉన్న శ్రద్ధ ఏళ్ల గడుస్తున్నా గ్రామాల్లో డ్రెయినేజీలపై జీఎంఆర్ అధికారులకు లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



కట్టంగూర్ నర్సింగ్‌బజార్‌లో సర్వీసురోడ్డు వెంబడి అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ



పద్మశాలి కాలనీలో హైవే పక్కనే నిర్మించకుండా వదిలివేసిన డ్రెయినేజీ

పద్మశాలికాలనీని పట్టించుకోని హైవే అధికారులు..

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండల కేంద్రంలోని కురుమర్తి రోడ్డ వెంబడి హైవే పక్కనే ఉన్న పద్మశాలికాలని నుంచి కట్టంగూర్ బస్టాండ్ వరకు హైవే పక్కనే సర్వీస్ రోడ్డు, డ్రెయినేజీలు నిర్మించాల్సి ఉన్నా హైవే అధికారులు ఆ నిబంధనలను తుంగలో తొక్కారు. హైవే పక్కనే సర్వీసు రోడ్డు నిర్మించాల్సిన ప్రాంతంలో మొక్కలు నాటి డ్రెయినేజీ నిర్మించకుండా వదిలివేశారు. దీంతో పద్మశాలికాలనీ ప్రజలు 10 సంవత్సరాలుగా డ్రెయినేజీలు, సర్వీస్‌రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి వచ్చే ఇందిరమ్మ కాలనీ, పద్మశాలికాలనీ, కురుమర్తి గ్రామప్రజలతో పాటు శాలిగౌరారం మండల ప్రజలు నిత్యం వస్తుండడంతో హైవే పక్కనే సర్వీసురోడ్డు అధికారులు నిర్మించకపోవడంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు రాంగ్‌రూట్‌లో వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీలు పూర్తి చేయడంతో పాటు పద్మశాలికాలనీ నుంచి కట్టంగూర్ బస్టాండ్ వరకు సర్వీసు రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అసంపూర్తి డ్రెయినేజీల పనులు పూర్తిచేయాలి



అసంపూర్తిగా నిర్మించిన డ్రెయినేజీలతో తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. మురికి నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. డ్రెయినేజీ నిర్మించేటప్పుడు మధ్యలో చిన్నపాటి సిమెంట్ గూనలు ఏర్పాటు చేయడంతో చెత్తచెదారం అడ్డుపడి మురుగునీరు వెళ్లడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి గూనలు తొలగించి డ్రెయినేజీలను నిర్మించాలి. అదే విధంగా పద్మశాలి కాలనీ నుంచి కట్టంగూర్ బస్టాండ్ వరకు సర్వీసు రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలి.

– చెరుకు శ్రీను, కట్టంగూర్

అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఏర్పాట్ల పరిశీలన



సమావేశ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

మర్రిగూడ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నేడు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం చండూరు ఆర్డీఓ డి.సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవిశ్వాస సమావేశానికి 2/3 కోరం ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అవిశ్వాస తీర్మాణాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో డివిజన్ వ్యాప్తంగా 2098 దరఖాస్తులకు పరిష్కారం చూపే దిశగా చొరవచూపుతున్నామన్నారు. డివిజన్ వ్యాప్తంగా 307పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, నాలుగు ఎస్ఎస్‌టీ టీంల ద్వారా చెక్‌పోస్టుల ఏర్పాటు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 32సెక్టార్ ఆఫీసర్లు ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో ధరణి స్పెషల్ డ్రైవ్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జూటూరు తారకరామన్, సీనియర్ అసిస్టెంట్‌లు బరిగెల సుదర్శన్, శ్రీనునాయక్, ఆర్‌ఐలు బషీర్ అలీ, పాండురంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి



అన్నదానం చేస్తున్న శివలీలారెడ్డి

నల్లగొండటౌన్ : ప్రతిఒక్కరూ సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలని న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీలారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్లాక్‌టవర్ సమీపంలో నిరాశ్రయులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపకుడు చిలుముల బాల్‌రెడ్డి, సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, బండమీది పరమేశ్వరి, ఆర్ఎంపీ డాక్టర్లు, సామాజిక సేవ కర్తలు దాసోజు కృష్ణమాచారి, భిక్షాల మహేష్, బడుగుల శ్రీనివాస్, తలారి ప్రవీణ్, లక్ష్మి, వెంకటేశ్వర్లరెడ్డి, కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

గోడపై వేసిన ప్రచార చిత్రాలకు ముసుగులు

సాక్షి ఎఫెక్ట్..

శాలిగౌరారం : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో మండలంలోని అడ్లూరు గ్రామంలో గోడలపై ఉన్న రాజకీయ పార్టీల ప్రచార చిత్రాలకు మండల అధికారులు శుక్రవారం ముసుగులు వేశారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నప్పటికీ గ్రామంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు వేసుకున్న సంబంధిత పార్టీల నేతలు, గుర్తులతో కూడిన గోడ చిత్రాలకు ఆదిపత్యపోరుతో ఎలాంటి ముసుగులు లేకుండా బహిరంగంగా దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'సాక్షి' దినపత్రికలో శుక్రవారం 'ఎన్నికల కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యం!' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం మండల అధికారులు సంబంధిత గోడ చిత్రాలు కనిపించకుండా ముసుగులు వేశారు.



అడ్లూరులో గోడలపై ఉన్న రాజకీయ పార్టీల ప్రచార చిత్రాలకు ముసుగులు వేసిన అధికారులు



అడ్లూరులో గోడలపై ఉన్న ప్రచార చిత్రాలకు ముసుగులు వేసిన అధికారులు

పెట్రోలియం డీలర్లకు కమీషన్ పెంచాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పెట్రోలియం డీలర్లు

నకిరేకల్ : పెట్రోలియం డీలర్లకు కమీషన్ పెంచాలని డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దైద రవీందర్ కోరారు. పెట్రోలియం డీలర్లకు ఏడు ఏళ్లుగా కమీషన్ పెంచలేదని, ఈఏడాదైనా కమీషన్ పెంచాలని కోరుతూ పట్టణంలోపెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరలకనుణంగా పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లకు సరైన వేతనాలు ఇవ్వలేక పోతున్నామన్నారు. విద్యుత్ చార్జీలు రెట్టింపు అవుతున్నాయన్నారు. వెంటనే పెట్రోల్‌పై కమీషన్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల విజయ్‌కుమార్, సంఘం ప్రతినిధులు రావుమిట్ట పూర్ణచందర్ రెడ్డి, జయం శ్రీనివాస్, వేమవరపు నర్సింహులు, బడుగుల నరేందర్, గజ్జెల శ్రీనివాస్, భాస్కర్, విజయలక్ష్మి, తేలు నాగయ్య, ఆకుల నాగయ్య, విక్రమ్, శివ, రమేష్, కోత్తురు వేంకటేశ్వరావు, రాంమెహన్, సుదీర్, సనీల్, లక్ష్మారెడ్డి, నరేష్, వెంకట్‌రెడ్డి, షేక్ సైదా, వేణు, లక్ష్మీనర్సయ్య, శంకర్, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని మెజారిటీతో గెలిపించాలి



మాట్లాడుతున్న ఏర్పుల యాదయ్య

మర్రిగూడ : భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2న చౌటుప్పల్‌లో పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు, సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మతోన్మాద బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, అంజాచారి, వెంకటేష్, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, నామ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

మిర్యాలగూడ : ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి టెట్ ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను ప్రభుత్వం తొలగించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ కోరారు. శుక్రవారం బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని అర్హతల అనంతరం డీఎస్సీ రాసి మెరిట్ వచ్చిన వారినే ఉపాధ్యాయులుగా నియమించారని గుర్తు చేశారు. మరోవైపు ఉపాధ్యాయులు పదోన్నతి పొందడానికిత జీఓ టెస్ట్, ఈఓ టెస్ట్‌లు ఉన్నాయని వాటి ఆధారంగానే పదోన్నతులు ఇస్తున్నారని మధ్యలో టెట్ పాస్ కావాలనే నిబంధనతో ఉపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పుడో 20- 25ఏళ్ల కిందట ఎంపికైన ఉపాధ్యాయులు ప్రస్తుతం టెట్ అర్హత సాధించడం అసాధ్యమన్నారు. కొత్తకొత్త నిబంధనల పేరుతో ఉపాధ్యాయులకు పదోన్నతులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఎన్‌సీఈఆర్టీ, ఎస్‌సీఈఆర్టీ ఈ విషయమై సమగ్ర చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని, తద్వారా ఉపాధ్యాయ పదోన్నతులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్, శ్రీనునాయక్, లాలునాయక్, దేవి, కోట్యా, సైదా, జమ్లు తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి సమ్మేళనం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్పీఆర్ స్కూల్ లో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి సమ్మేళనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం సంయోజకురాలు సత్యావతి, నీలామారెడ్డి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి పాండరీనాథ్, జిల్లా విభాగ్ గంజి సుధాకర్, మాతృశక్తి నాయకురాల్లు ఎన్‌సీ పద్మ, శ్రీవాణి, నాంపల్లి రామ్‌కుమార్, చిత్తలూరి శ్రీనివాస్, సత్సంగ్, రాపర్తి శ్రీనివాస్, నాగరాజు, పాల యాదయ్య తదితరులున్నారు.

ఏసు చూపిన మార్గంలోనే ప్రేమ, శాంతి



నల్లగొండ : మరియమాత చర్చిలో క్రీస్తు సందేశం అందిస్తున్న ఫాదర్ జోసెఫ్‌రెడ్డి



మరియమాత చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు శిలువ ప్రదర్శన

- చర్చిల్లో గుడ్ ఫ్రైడే

రామగిరి(నల్లగొండ) : ఏసు ప్రభువు చూపిన మార్గంలో ప్రేమ, కరుణ, శాంతి ఉంటాయని మరియరాణి చర్చి ఫాదర్ రెవరెన్ తుమ్మ జోసెఫ్‌రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. మరియరాణి కెతిడ్రేల్ చర్చి నుంచి క్రీస్తు శ్రమలను నాటక రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫాదర్ శ్రవణ్, ఆర్లరెడ్డి, ఆర్పోస్, పసల శౌరయ్య, బ్రదర్స్, సిస్టర్స్ ఉన్నారు.

కవనెంట్ చర్చిలో..

పట్టణంలోని గొల్లగూడలో గుడ్ ఫ్రైడే సందర్భంగా కవనెంట్ చర్చిలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాజంలో ఒకరినొకరు క్షమించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా క్వాయార్ టీమ్ శిలువను ఊరేగిస్తూ పాటలు పాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రేస్, రూతు, యోహన్, రాజశేఖర్, ప్రభాకర్, తేజ, మాధవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

న్యూ జెరూసలెం చర్చిలో..

గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని న్యూ జెరూసలెం చర్చిలో రెవ.జాన్‌శాస్త్రి తీగల వాక్య సందేశాన్ని అందించారు. ఏసుప్రభు కల్వరి శిలువలో ప్రేమ, క్షమాపణ, కరుణ సామరస్యంతో అందరూ జీవించాలని బోధించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉమాషకీనా, రవి, సందీప్, జోషిరాయ్, వీరబాబు, నాగేందర్, స్వర్ణలత, నిస్సి పాల్గొన్నారు

సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిస్ట్ చర్చిలో..

పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో గల సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కాలేబ్ మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి సందేశాన్నిస్తూ జీసస్ చేసిన త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ టీఎస్ క్రిష్టఫర్, సెక్రటరీ పి.అబ్షాలొమ్, వైస్ ప్రెసిడెంట్ ఐ.మాణిక్యం, ఆనందప్రసాద్ కృపానందం, జె.సర్వోదయ మమని, కె.రామారావు, కమలమ్మ, ఆషయ్య, వై.దాసు, మత్స్యగిరి, టీఎస్ విలియమ్స్, లక్కీస్టాలిన్, ప్రేమ్‌కుమార్, టీఎస్ ఫ్రాన్సిస్, టెన్నిసన్, చిత్తరంజన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

షాలోం వర్షిప్ సెంటర్‌లో..

పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల సుందరయ్యకాలనీ షాలోం వర్షిప్ సెంటర్‌లో గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ సుధీర్‌కుమార్ జిల్లెళ్ల అధ్యక్షతన 7గురు పాస్టర్లు సందేశమిచ్చారు. జ్యోతి ప్రిస్కిల్లా, శేఖర్, ముత్తు, డేవిడ్ రాజ్, లాజరస్, మాణిక్యం, ప్రభుదాస్ పాటలతో అలరించారు.

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కేతేపల్లి, ఇనుపాముల, రాయపురం, బీమారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు ఉపవాస దీక్షలు చేశారు. కేతేపల్లిలో నిర్వహించిన శిలువ ప్రదర్శనలో మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయా చర్చిల మత గురువులు మాదాను బాలశౌరి, భీమారం నిజదేవుడు ఏసుక్రీస్తు మినిస్ట్రీస్ మార్నేని థామస్, చర్చి కమిటీ సభ్యులు, పసల ఆరోగ్యయ్య, మాదాను బాలస్వామి, ఆర్లగడ్డ అమర్, జోసఫ్, విజయ్‌రాజు, విజయ్‌కుమార్, ధనరాజ్, పాలిశెట్టి జోజప్ప, శౌరి, గుద్దింటి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని కమ్మగూడెం ఏసు నామకరణ చర్చిలో ప్రత్యేక పూజల అనంతరం ఏసు శిలువను మోస్తూ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పాధర్ ధన్‌రాజు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : మరియమాత చర్చి ఆధ్వర్యంలో శిలువపై ఏసుప్రభును కట్టి వేలాడ దీస్తూ ప్రదర్శన



మరియమాత చర్చి ఆధ్వర్యంలో శిలువపై ఏసును వేలాడ దీసిన ప్రదర్శన



నల్లగొండ : క్రీస్తు మరణంతో రోధిస్తున్న క్రైస్తవ యువతుల ప్రదర్శన



నల్లగొండ : కవనెంట్ చర్చిలో క్రీస్తు ఆదరణ గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు



నల్లగొండ : జెరూసలెం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న రెవరెండ్ తీగల జాన్ శాస్త్రి



నల్లగొండ : షాలోం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బిషప్ జల్లెల సుధీర్‌కుమార్



నల్లగొండ : క్లాక్‌టవర్ సెంటినరి సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్టు చర్చిలో పాల్గొన్న క్రైస్తవులు



కేతేపల్లిలో శిలువ ప్రదర్శనలో పాల్గొని ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు



మునుగోడులో శిలువను ఊరేగిస్తున్న క్రైస్తవులు

టీఎంసీ సభ్యులకు ఘన సన్మానం



టీఎంసీ సభ్యులను సన్మానిస్తున్న వైద్యులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలుపొందిన టీఎస్ఎంసీ సభ్యులు శ్రీనివాస్, నరేష్, శ్రీకాంత్ జూకూర్, విష్ణులను శుక్రవారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ అనిత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు సీహెచ్. పుల్లారావు, రమేష్, విజయ్, రాజేశ్వరి, సుచరిత, సుబ్బారావు, దైవాదీనం, సుధాకర్, వినోద్, విశ్వజ్యోతి, సంతోష్, శశీధర్, ప్రశాంత్, హరికృష్ణ, రితేష్, శశాంక, గణేష్, హరీష్, రామ్‌మనోహర్, వినయ్, చైతన్య, ధరణిధర్, క్రాంతి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.